# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 278 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | నవంబర్ | 18-11 -2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## వరిసాగుపై బీఆర్ఎస్‌ది తప్పుడు ప్రచారం

- కాళేశ్వరం లేకున్నా రైతులు పంటలు పండించారు

హైదరాబాద్ 17, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
కాళేశ్వరం వల్లే తెలంగాణలో వరి సాగు పెరిగిందన్న బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైందని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ కుంగి, నీటిని నిల్వ చేసే పరిస్థితి లేకపోయినా, ఎన్డీఎస్ఏ సూచన మేరకు అన్నారం, సుందిళ్లలో నీటిని నిల్వ -మిగతా 2 లో



## ప్రధాని మోడీకి నైజీరియా అత్యున్నత పురస్కారం..

నైజీరియా 17, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
భారత ప్రధాని మోడీకి నైజీరియా ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించింది. 'ది ఆర్డర్ ఆఫ్ ది నైజర్' గ్రాండ్ కమాండర్‌ను ఆయనకు ఇవ్వనున్నది. 1969లో క్వీన్ ఎలిజబెత్‌కు నైజీరియా ఈ అవార్డును -మిగతా 2 లో



## సచివాలయంలో భారీ మార్పులు

వాస్తు కోసమే అంటూ ప్రచారం

హైదరాబాద్
తెలంగాణ సచివాలయం ప్రధాన గేట్లతో పాటు రోడ్లలో కీలక మార్పులు చేస్తున్నారు. ఆదివారం తూర్పు వైపు ఉన్న బాహుబలి గేటుగా పిలిచే ప్రధాన ద్వారాన్ని పూర్తిగా తొలగించారు. తూర్పు వైపు లుంబనీ పార్క్ ఎదురుగా ఉన్న ఈ గేటు నుంచే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాకపోకలు సాగించేవారు. ఆ గేటు నుంచి సచివాలయం లోపల ప్రధాన ద్వారం వరకు వాహనాల రాకను కొంతకాలంగా నిలిపివేశారు. అక్కడే తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు చుట్టూ లాన్, ఫౌంటెయిన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈశాన్యం వైపు మరో గేటు నిర్మిస్తున్నారు. ఇందుకోసం ఇనుప గ్రిల్స్‌ను తీసేశారు. సచివాలయానికి ప్రస్తుతం -మిగతా 2 లో

## మరోసారి భగ్గుమన్న మణిపూర్

- సిఎం, మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాలపై దాడులు
- ఆస్తులు ధ్వంసం వాహనాలకు నిప్పు
- నిరవధిక కర్ఫ్యూ ఇంటర్నెట్ సేవల నిలిపివేత
- బిజెపికి ఎన్‌పిపి మద్దతు ఉపసంహరణ



ఇంఫాల్ 17, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
మణిపూర్‌లో దాదాపు పద్దెనిమిది మాసాల నుంచి కొనసాగుతున్న హింసాకాండకు ముగింపు కనుచూపు మేరలో కానరావడం లేదు. రాష్ట్రం తాజాగా మరోసారి హింస పెద్దయెత్తున చెలరేగింది. ఆందోళనకారులు వీధుల్లోకి వచ్చి విధ్వంసానికి పాల్పడ్డారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ సహా పలువురు -మిగతా 2 లో

## పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ

మాయగాళ్ల మాటలు నమ్మి మోసపోకండి
నిరుద్యోగులకు మంత్రి దామోదర రాజనర్సింహ సూచన



హైదరాబాద్
వైద్యారోగ్యశాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఆ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ నిరుద్యోగులకు సూచించారు. -మిగతా 2 లో



## హైపర్‌సోనిక్ క్షిపణి పరీక్ష సక్సెస్

- భారత్ అమ్ములపొదిలో మరో మిస్సైల్
- శబ్దం కంటే ఐదు రెట్ల వేగంతో ప్రయాణం
- స్వదేశీ పరిజ్ఞానంతోనే అభివృద్ధి
- అనేక పేలోడ్లను తరలించే సామర్థ్యం

భువనేశ్వర్17, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
భారత్ తన తొలి దూర శ్రేణి హైపర్‌సోనిక్ క్షిపణిని ఒడిషా తీరం నుండి ఆదివారం విజయవంతంగా పరీక్షించింది. భారత -మిగతా 2 లో

## బీఆర్ఎస్‌కు ప్రొటెక్టర్‌గా బీజేపీ



- 24 గంటల నిద్రతో ఏం తెలుసుకున్నారో చెప్పాలి
- సబర్మతి రివర్ ఫ్రంట్‌కు లేని అభ్యంతరం మూసీకి ఎందుకు?
- రెండు పార్టీలు పరస్పరం సహకరించుకుంటున్నాయి
- డీపీఆర్ వచ్చేంతవరకు కూడా ఓపిక పట్టరా?
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్

మూసీ నిద్ర అంటే ఇదేనా?

-హైదరాబాద్17, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఆ పార్టీకి చెందిన నేతలు మూసీ నిద్ర పేరిట పెద్ద డ్రామా చేశారని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. మూసీ నిద్ర అంటే ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వాటికి పరిష్కారం -మిగతా 2 లో

## మిస్ యూనివర్స్ గా డెన్మార్క్ బ్యూటీ విక్టోరియా థెల్విగ్




హైదరాబాద్
డెన్మార్క్ అందాల భామ విక్టోరియా కెజార్ హెల్వింగ్ మిస్ యూనివర్స్-2024 కిరీటం కైవసం చేసుకుంది. ఈ డెన్మార్క్ బ్యూటీ వయసు 21 సంవత్సరాలు. అంతర్జాతీయ అందాల పోటీల్లో డెన్మార్క్ దేశానికి ఇదే తొలి టైటిల్ కావడం విశేషం. ఈ ఏడాది విశ్వసుందరిగా నిలిచిన విక్టోరియా థెల్విగ్ కు గతేడాది మిస్ యూనివర్స్ గా గెలిచిన షెన్నిస్ పలాసియస్ (నికరాగువా) కిరీటధారణ చేసింది. ఈ మిస్ యూనివర్స్ పోటీల్లో ఫస్ట్ రన్నరప్ గా మెక్సికో సుందరి మరియా ఫెర్నాండా బెల్ ట్రాన్, సెకండ్ రన్నరప్ గా నైజీరియా ముద్దుగుమ్మ -మిగతా 2 లో

## ఈవీలకు బంపర్ ఆఫర్

- పాలసీ ప్రకటించిన రవాణామంత్రి పొన్నం

-హైదరాబాద్
ఎలక్ట్రిక్ వాహనాలకు (ఈవీ) పలు ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకుంది. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ వివరాలను తెలిపారు. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు. ఫోర్ వీలర్స్, ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాలు, ట్రై గూడ్స్ వాహనాలకు ఎలాంటి ట్యాక్స్‌లు ఉండబోవని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఈ నూతన ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ 2026 డిసెంబర్ 31 వరకు అమల్లో -మిగతా 2 లో



# బీఆర్ఎస్‌కు ప్రొటెక్టర్‌గా బీజేపీ

(మొదటి తరువాయి)

చూపించడం, ప్రభుత్వాల దృష్టికి తేవడం అని అన్నారు. కానీ బీజేపీ నేతలు మాత్రం ఫోటో షూట్లు కొత్త బెడ్లు కొత్త బెడ్‌షీట్లు దోమలు కుట్టకుండా కాళ్లకు సాక్స్ వేసుకుని నిద్ర చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మూసీ పక్కనగానీ, బఫర్ జోన్లో కూడా నిద్ర చేయలేదన్నారు. మూసీకి ఎక్కడో దూరంగా నిద్ర చేస్తే కాలుష్యం, దుర్గంధం, దోమలు, ఈగలతో ప్రజలు పడుతున్న కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఇంతకు కిషన్‌రెడ్డికి మురుగు వాసన వచ్చిందో, లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ సీఎంగా ఉన్న సమయంలో సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రారంభించి 20 ఏండ్లు అవుతున్నా పూర్తి కాలేదన్నారు. అక్కడి 13వేల మంది నిర్వాసితులకు పరిహారం కూడా ఇవ్వలేదని విమర్శించారు. సబర్మతికి లేని అభ్యంతరం మూసీకి ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఎంపీ బలరాం నాయక్, పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్‌కు ఎప్పుడు కష్టమొచ్చినా బీజేపీ రక్షణ కవచంలా నిలబడుతుందని అన్నారు. అనేక విషయాల్లో ఆ రెండు పార్టీలు పరస్పరం సహకరించుకుంటున్నాయని విమర్శించారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు డీపీఆర్ వచ్చేంతవరకు కూడా ఓపిక పట్టరా? అని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ప్రశ్నించారు. మూసీ నిద్ర పేరిట చిలిపి చేష్టలు చేస్తున్నారని అన్నారు. 'చారుపే చర్చ' కాదు%ఔ%'మూసీ పే చర్చ' చేయాలని కోరారు. మూడు నెలలపాటు నిద్ర చేస్తే అర్థమవుతుందంటూ సీఎం సూచించారనీ, 12 గంటలు నిద్ర చేస్తే ఏం తెలుస్తుందని ప్రశ్నించారు. అక్కడికెళ్లి కేంద్ర మంత్రి ఏం సాధించారని అన్నారు. నిరాశ్రయులకు డబుల్‌బెడ్ రూమ్‌లు ఇస్తామన్నారు. గుజరాత్‌కు గులాములుగా మారి, రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని విమర్శించారు. దక్షిణ భారతదేశం అభివృద్ధి కాకూడదా? అని ఆయన ప్రశ్నించారు. మూసీ రంగారెడ్డి, హైదరాబాద్, నల్లగొండ జిల్లాల గుండా 150 కి.మీ దూరం ప్రవహిస్తున్నదని చెప్పారు. ఆ రైతులకు పంట పొలాలకు నీరు అందుతుందన్నారు. రానున్న కాలంలో ప్రళయాలు వస్తాయని నిపుణులు చెబుతున్నారని చెప్పారు. దీంతో ప్రజలకు సురక్షితమైన హైదరాబాద్‌ను అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ముందుకు పోతున్నారని అన్నారు. మూసీ ప్రక్షాళనపై కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ అవగాహన ఉందనీ, కాబట్టి తాము నిద్ర చేయాల్సిన అవసరం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అయితే మూసీ నిద్ర చేసిన కిషన్‌రెడ్డి ప్రభుత్వానికి మంచి ప్లాన్ ఇవ్వాలని కోరారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లాగా కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్ పంపించబోదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతుందంటూ ప్రశ్నించగా.. అది బీఆర్ఎస్, బీజేపీ సృష్టిస్తున్న ప్రచారమేనని చెప్పారు. కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి కోరామనీ, ఆయన ఎందుకు అనుమతి ఇవ్వడం లేదో అర్థం కావడం లేదన్నారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.. లగచర్ల నిర్వాసితులకు భూమికి భూమి, భూమి అందుబాటులోని సమయంలో పైసలు ఇస్తామన్నారు. ఫార్మా కంపెనీకి భూసేకరణ కోసం ప్రయత్నిస్తున్న క్రమంలోనే బీఆర్ఎస్ రైతులను రెచ్చగొట్టిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రచారాన్ని ప్రజలు నమ్మకూడదని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. లగచర్లలో ఫార్మా కంపెనీ సీఎం అల్లుడు కోసమేనా? అన్న ప్రశ్నకు అది బీఆర్ఎస్ చేస్తున్న పుకార్లు అని ఎంపీ కొట్టిపారేశారు.

# హైపర్‌సోనిక్ క్షిపణి పరీక్ష సక్సెస్

(మొదటి తరువాయి)

రక్షణ పరిశోధన-అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఈ పరీక్షను నిర్వహించింది. భారత్ పరీక్షించిన తొలి హైపర్‌సోనిక్ క్షిపణి ఇదే కావడం గమనార్హం. బాలిస్టిక్ క్షిపణుల వేగంతో సమానంగా ఇది ప్రయాణిస్తుంది. అదే విధంగా క్రూయిజ్ క్షిపణుల సామర్థ్యం వీటి సొంతం. ప్రయోగంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందిస్తూ 'ఒడిషా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఐలాండ్ నుండి హైపర్‌సోనిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించడం ద్వారా భారత్ ఒక ప్రధాన మైలురాయిని అధిగమించింది. ఇది చారిత్రాత్మక ఘట్టం. ఈ పరీక్ష కీలకమైన, అత్యాధునికమైన సైనిక సాంకేతికతలను కలిగిన కొన్ని దేశాల సరసన భారత్‌ను చేర్చింది' అని కొనియాడారు. దేశీయ పరిజ్ఞానంతోనే సాయుధ దళాల అవసరాల కోసం ఈ క్షిపణి వివిధ పేలోడ్లను తన వెంట తీసుకుపోతుందని, 1,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం చేరుకుంటుందని అధికారిక ప్రకటనలో వివరించారు. ఈ క్షిపణిని పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో హైదరాబాదులోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం క్షిపణి కాంప్లెక్స్ ప్రయోగశాలలలో అభివృద్ధి చేశారు. ఈ ప్రాజెక్టులో ఇతర డీఆర్‌డీఓ ల్యాబ్‌లు, పరిశ్రమ భాగస్వాములు కూడా పాలుపం చుకున్నారు. మన దేశం నాలుగు సంవత్సరాల క్రితమే హైపర్‌సోనిక్ టెక్నాలజీ డిమానిస్ట్రేటర్ వెహికల్ (హెచ్‌ఎస్‌టీడీవీ)ని విజయవంతంగా పరీక్షించింది. తద్వారా ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగిన అమెరికా, చైనా, రష్యా సరసన చేరింది. కాగా కీలకమైన అనేక సాంకేతికతలను సరిచూసుకున్న తర్వాతే సూపర్‌సోనిక్ క్షిపణిని పరీక్షించారు.

**ప్రత్యేకతలు ఇవే**

ఈ క్షిపణి గంటకు 6,115 కిలోమీటర్ల వేగంతో%ఔ% అంటే శబ్దం కంటే ఐదు రెట్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఇతర బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణుల వేగంతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. సంప్రదాయ క్షిపణులతో పోలిస్తే వీటి ఆచూకీని కనిపెట్టడం చాలా కష్టం. ఇవి నిమిషాల వ్యవధిలోనే సంప్రదాయ, అణు పేలోడ్లను సరఫరా చేయగలవు. ఈ క్షిపణులు మధ్యలోనే తమ గమ్యాన్ని మార్చుకుంటాయి. కాబట్టి దానిని అంచనా వేయడం అసంభవం. క్షిపణిలోని స్క్రామ్‌జెట్ ఇంజిన్లు వాతావరణం నుండి ప్రాణవాయువును గ్రహించి హైడ్రోజన్ ఇంధనంతో దానిని కలుపుకొని ప్రయాణిస్తాయి.

# మరోసారి భగ్గుమన్న మణిపూర్

(మొదటి తరువాయి)

మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాలపై దాడి చేశారు. ఇళ్లు, ఆస్తులను దగ్ధం చేశారు. ఇటీవల కిడ్నాప్‌కు గురైన ఆరుగురిలో ఇద్దరి మృతదేహాలు లభ్యం కావడంతో ఆందోళనకారులు ఈ విధ్వంసానికి పాల్పడుతున్నారు. మహిళలు, చిన్నారులను పొట్టనపెట్టుకుంటున్న వారిని శిక్షించలేకపోతే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శనివారం రాత్రి ఆందోళనకారులు ఇంఫాల్ ఈస్ట్‌లో ఉన్న ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ పూర్వీకుల నివాసంపై దాడికి దిగారు. అయితే భద్రతా సిబ్బంది ఆందోళనకారులపై టియర్ గ్యాస్, రబ్బరు బుల్లెట్లు ప్రయోగించి వారిని నిలువరించారు. అలాగే, ఆందోళనకారులు నింగ్‌తౌఖోంగ్‌లో పిడబ్ల్యూడి మంత్రి గోవిందాస్ కొంతౌజం, లాంగ్‌మీడాంగ్ బజార్‌లో హియాంగ్లాం బిజెపి ఎమ్మెల్యే వై. రాధేశ్యామ్, తౌబల్ జిల్లాలో వాంగ్‌జింగ్ టెన్థా బిజెపి ఎమ్మెల్యే పవోనమ్ బ్రోజెన్, ఖుంద్రాక్‌పామ్ తూర్పు జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యే టీ లోకేశ్వర్‌ల ఇళ్లను కూడా తగులబెట్టారు. అయితే ఈ సమయంలో శాసనసభ్యులు, వారి కుటుంబ సభ్యులు ఇంట్లో లేరు, ఈ సంఘటనలలో ఇళ్ళు పాక్షికంగా కాలిపోయాయని పోలీసులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఆందోళనకారులు బిజెపి ఎమ్మెల్యే, బీరెన్ సింగ్ అల్లుడు ఆర్‌కె ఇమోతో సహా మంత్రులు సపమ్



రంజన్, ఎల్. సుసీంద్రో సింగ్, వై. ఖేమ్‌చంద్, బిజెపి శాసనసభ్యులు సపం కుంజకేసోర్, జోయ్కిషన్ సింగ్ ఆస్తులను కూడా ధ్వంసం చేశారు. వాంగ్‌ఖేరు సీటుకు చెందిన జెడియు ఎమ్మెల్యే అరుణ్ లాంగ్‌తబల్‌కు చెందిన శాసనసభ్యుడు కరమ్ శ్యామ్‌ల ఇళ్లను కూడా వారు ఘెరావ్ చేశారు. కైషామ్‌థాంగ్ స్వతంత్ర శాసనసభ్యుడు సపమ్ నిషికాంత సింగ్‌కు చెందిన స్థానిక వార్తాపత్రిక కార్యాలయ భవనాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు చేశారు. ఈ అల్లర్లతో శాంతి భద్రతల పరిస్థితి అదుపు తప్పడంతో ఇంఫాల్ లోయలోని ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్, తౌబాల్, కక్‌చింగ్ జిల్లాలలో నిరవధిక కర్ఫ్యూ విధించారు. ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే నివాసాల వద్ద భద్రత పెంచారు. ఇంఫాల్‌లోని వేర్వేరు ప్రాంతాలలో ఆందోళన చేస్తున్న నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు భాష్పవాయు గోళాలు ప్రయోగించారు.

ఏం జరిగింది ?

ఇటీవల జిరిబామ్‌లో ఉగ్రవాదులు, భద్రతాదళాల మధ్య కాల్పులు జరిగిన తర్వాత జిరిబామ్‌లోని పునరావాస కేంద్రం నుండి ఆరుగురు అదృశ్యమయ్యారు. వీరిలో ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి మృతదేహాలు శనివారం బారక్ నదిలో లభించాయి. ఓ మహిళ, ఇద్దరు చిన్నారుల మృతదేహాలను శుక్రవారం రాత్రి కనుగొన్నారు. దీనిపై ఆగ్రహించిన నిరసనకారులు ప్రదర్శనలు జరిపారు.

# పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ

(మొదటి తరువాయి)

ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతున్నదని స్పష్టం చేశారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 11 నెలల్లోనే 7 వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేశామని మంత్రి గుర్తు చేశారు. మరో 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు, 732 ఫార్మాసిస్ట్ (గ్రేడ్ 2) పోస్టులు, 1,284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు, 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 156 ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు, 45 అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎంఎన్‌జే) పోస్టులు, 24 ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భవిష్యత్తులో మరిన్ని పోస్టులకు నోటిఫికేషన్లు వస్తాయని తెలిపారు. విద్యార్హతలు, రాతపరీక్షలు ఇతర నిబంధన ప్రకారం పారదర్శకంగా ఈ పోస్టుల భర్తీ జరుగుతున్నదని చెప్పారు. ఉద్యోగాలు ఇప్పిస్తామనే దళారులుంటే మోసపోకుండా అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు ఇచ్చి, వారిపై ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు మోసగాళ్ల సమాచారాన్ని అందజేయాలని కోరారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసేవారిపై కఠిన చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు.

## మిస్ యూనివర్స్ గా డెన్మార్క్ బ్యూటీ విక్టోరియా థెల్విగ్

(మొదటి తరువాయి)

చిడిమ్మా అడెట్షినా ఎంపికయ్యారు. కాగా, ఈ విశ్వసుందరి పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించిన మిస్ ఇండియా (యూనివర్స్) రియా సింఘా టాప్-12లో చోటు దక్కించుకోవడంలో విఫలమైంది. ప్రాథమిక రౌండ్లలో రాణించినప్పటికీ, ఫైనల్ రౌండ్ చేరేందుకు ఆ ప్రతిభ సరిపోలేదు. ఈసారి మిస్ యూనివర్స్ పోటీల్లో టాప్-12లో ఏడుగురు లాటిన్ అమెరికా దేశాలకు చెందినవారే. ఈ అందాల పోటీలు మెక్సికో దేశంలో జరిగాయి.

## ఈవీలకు బంపర్ ఆఫర్

(మొదటి తరువాయి)

ఉంటుందని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులు, కార్లు, ఆర్టీసీ, ప్రయివేటు ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేస్తే వందశాతం పన్ను మినహాయింపులు ఉంటాయని వివరించారు. ఈ మేరకు జీవో నెంబర్ 41 జారీ చేశామన్నారు. ఈ పాలసీ రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుందన్నారు. సోమవారం నుంచే ఈ పాలసీ అమల్లోకి వస్తుందనీ, ఎలక్ట్రిక్ వాహనాలకు ఎలాంటి పరిమితి లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణ కోసం మూడు వేల బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తేవాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఇప్పటి వరకు పరిమితి సంఖ్యలోనే ఎలక్ట్రిక్ వాహనాలు వాడుతున్నారనీ, ఈ సంఖ్యను పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు ఈవీ వాహనాల కొనుగోలుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. 15 ఏండ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేసేందుకు ప్రత్యేక పాలసీ తెచ్చామని గుర్తుచేశారు. పాత వాహనాలను ఆ పాలసీ ద్వారా స్క్రాప్ చేస్తే, ప్రోత్సాహకాలు లభిస్తాయని చెప్పారు. దేశంలో ఏటా రోడ్డు ప్రమాదాల వల్ల 1 లక్ష 50 వేల మంది చనిపోతున్నారనీ, రాష్ట్రంలో రోజుకు 20 మంది చనిపోతున్నారని వివరించారు. రోడ్డు భద్రతపై లైసెన్స్ ఇచ్చేముందు అవగాహన కల్పించాలని గురువారెడ్డి సంస్థ సిఫార్సు చేసిందనీ, దాన్ని అమలు చేస్తామన్నారు. యునిసెఫ్ ద్వారా పాఠశాలల్లో అవగాహనా పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రవాణాశాఖకు కొత్త లోగో, కొత్త వాహనాలు వస్తాయనీ, కొత్తగా ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఎన్‌ఫోర్స్‌మెంట్ ట్రాఫిక్ పోలీసుల మాదిరే వాహనాల తనిఖీలు చేస్తారని చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలు చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో 5వేల ఈవీ వాహనాలకు మాత్రమే వర్తించేలా పన్ను మినహాయింపులు ఇచ్చారనీ, ఇప్పటి వరకు లక్షా 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలు రిజిస్ట్రేషన్ అయ్యాయని చెప్పారు. తాము ఈ పరిమితిని ఎత్తేస్తున్నామన్నారు. పొల్యూషన్ చెకప్ చేసే వాహనాలు సరిగా పనిచేయట్లేదనీ, అందుకే ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్ తీసుకొస్తున్నామన్నారు. సమావేశంలో రవాణాశాఖ కార్యదర్శి వికాస్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరిసాగుపై బీఆర్ఎస్‌ది తప్పుడు ప్రచారం

(మొదటి తరువాయి)

చేయకపోయినా, కాళేశ్వరంతో సంబంధం లేకుండా తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రికార్డు స్థాయిలో వరిధాన్యం పండిందని తెలిపారు. ఇది తెలంగాణ రైతుల ఘనత అనీ, వారి శ్రమ, చెమట, కష్టానికి ఫలితం దక్కిందన్నారు. తెలంగాణ రైతు దేశానికే గర్వకారణమనీ, ఈ ఘనత సాధించిన ప్రతి రైతు సోదరుడికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నామని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. వరి దిగుబడిలో తెలంగాణా రికార్డ్ 66.77 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి :మంత్రి ఉత్తమ్ వరి దిగుబడిలో తెలంగాణ రికార్డ్ సాధించిందని పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. 66.77 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించిందని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు గానీ, తెలంగాణా ఏర్పడ్డాక ఇంతటి దిగుబడి మొదటిసారని చెప్పారు. ఇది యావత్ భారత దేశంలోనే వరి దిగుబడి అరుదైన రికార్డుగా నమోదు అయ్యిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మూడు బ్యారేజీ లు పని చెయ్యక పోయినా వరి దిగుబడిలో అపురూపమైన విజయాన్ని సాధించామని వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికీ ఇది రైతు పక్షపాత ప్రభుత్వంగా పని చేస్తున్నదని తెలిపారు.

## ప్రధాని మోడీకి నైజీరియా అత్యున్నత పురస్కారం..

(మొదటి తరువాయి)

ప్రదానం చేసింది. అనంతరం, ఇప్పుడు మోడీకి అందజేయనున్నది. విదేశాల్లో మోడీ అందుకున్న అత్యున్నత అంతర్జాతీయ అవార్డుల్లో ఇది 17వ పురస్కారం. "నైజీరియాలోని అబుజా చేరుకున్న మోడీకి ఫెడరల్ క్యాపిటల్ టెరిటరీ మంత్రి నైసోమ్ ఎజెన్‌వో సాదరంగా స్వాగతం పలికి జ్ఞాపికను అందజేశారు. ఇది భారత ప్రధానిపై వారికున్న నమ్మకం, గౌరవానికి ప్రతీక" అని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పేర్కొన్నది. దేశాధ్యక్షుడు బొలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఆదివారం నైజీరియా చేరుకున్నారు. తర్వాత జీ-20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్తారు. అక్కడ వివిధ సభ్య దేశాధినేతలతో భేటీ కానున్నారు. 18, 19 తేదీల్లో రియో డీ జనీరోలో జరిగే శిఖరాగ్ర సమావేశానికి మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తదితరులు హాజరుకానున్నారు. 19న మోదీ గయానాకు చేరుకుంటారు. ఆ దేశాధ్యక్షుడి ఆహ్వానం మేరకు వెళ్తున్న ఆయన 21వ తేదీ వరకు అక్కడ ఉంటారు

## సచివాలయంలో భారీ మార్పులు

(మొదటి తరువాయి)

నాలుగు వైపులా ప్రధాన గేట్లున్నాయి. నైరుతి, ఈశాన్య గేట్లను కలుపుతూ రోడ్డు నిర్మిస్తున్నారు.వాస్తు కోసమే సచివాలయం గేట్లు, రోడ్లలో మార్పులు చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది.

# తిరుమలకి భక్తురాలి అరుదైన కానుక

-కోటి రూపాయల వెండి విరాళం



**తిరుపతి, నవంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
టీటీడీ బోర్డు మాజీ ఛైర్మన్ డీకే ఆదికేశవులు కుమార్తె తేజస్విని, మనవరాలు చైతన్య, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి కోటి రూపాయల విలువైన స్వర్ణ వైజయంతీ మాలను విరాళంగా అందజేశారు. ఈ మేరకు, టీటీడీ డిప్యూటీ ఈవో శ్రీ గోవింద రాజన్, ఈ మాలను స్వీకరించారు. అనంతరం దాతలు అమ్మవారిని దర్శించుకున్నారు.
తెజస్విని, చైతన్యలు తిరుమల శ్రీవారికి కూడా రూ. 2 కోట్ల విలువైన స్వర్ణ వైజయంతీ మాలను విరాళంగా అందజేశారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఈ విరాళాన్ని స్వీకరించారు. కార్తీకపౌర్ణమి గరుడసేవ తిరుమలలో శుక్రవారం రాత్రి కార్తీకపౌర్ణమి సందర్భంగా గరుడసేవ వైభవంగా జరిగింది. సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులను దర్శించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు. గోవిందరాజ స్వామివారి ఆలయంలో పౌర్ణమి గరుడసేవ తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా గరుడసేవ జరిగింది. సర్వాలంకార భూషితుడైన స్వామివారు గరుడునిపై మాడ వీధుల్లో విహరించి భక్తులను దర్శించారు. డిప్యూటీ ఈవో శాంతి, సూపరింటెండెంట్ మోహనరావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయుధ పూజ తిరుమల మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌లో శుక్రవారం ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొని, పూజలు నిర్వహించారు. శృంగేరి శారద పీఠం ఉత్సవాలు శృంగేరి శారద పీఠం ఉత్తరాధికారి శ్రీ విదు శేఖర భారతి తీర్థ స్వామీజీని టీటీడీ ఈవో శ్యామల రావు మర్యాదపూర్వకంగా కలిశారు. సనాతన ధర్మవ్యాప్తి, వేద పరిరక్షణ, వేద విద్యావ్యాప్తికి టిటిడి చేపడుతున్న కార్యక్రమాలను స్వామీజీకి వివరించారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ప్రపంచంతో పోటీ పడాలి

– వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**సిరిసిల్ల, నవంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని, మార్కెట్‌తో పోటీ పడాలని, మరింత వృద్ధిలోకి రావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. కలెక్టరేట్‌లో యజమానులు, ఆసాములతో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, టెస్కో జీఎం అశోక్ రావు హాజరయ్యారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆర్వీఎంకు సంబంధించి 66 లక్షల మీటర్ల క్లాత్ ఆర్డర్‌ను సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అన్ని ప్రభుత్వ శాఖలకు కావాల్సిన క్లాత్ ఆర్డర్ ఇప్పించేందుకు కృషి చేస్తున్నానని వివరించారు. మహిళా సంఘాల బాధ్యులకు ఏడాదికి రెండు చీరలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటికి సంబంధించిన డిజైన్లు పూర్తి అయ్యాయని, త్వరలో వాటికి అవసరమైన ఆర్డర్లు ఇస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కోసం యార్న్ డిపో ఏర్పాటుకు రూ. 50 కోట్లు మంజూరు చేశారని వెల్లడించారు. 80 శాతం క్రెడిట్‌పై యార్న్ అందజేస్తామని, టెస్కో ఆధ్వర్యంలో క్లాత్ సేకరిస్తామని తెలిపారు. కాటన్ వస్త్ర పరిశ్రమకు సహకారం అందిస్తామని, ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని పేర్కొన్నారు. విద్యుత్ సబ్సిడీ అంశం కూడా డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి తో చర్చిస్తామని ప్రకటించారు. సిరిసిల్లలో నిలిచిపోయిన పద్మశాలి భవనం పూర్తి చేసే విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. సిరిసిల్ల జిల్లా అభివృద్ధి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని స్పష్టం చేశారు. అన్ని పనులు ముందుకు సాగుతాయని పేర్కొన్నారు. మనోధైర్యంతో ముందుకుసాగాలి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన కార్మికులు మనోధైర్యంతో ముందుకుసాగాలని విప్ పేర్కొన్నారు. పరిశ్రమను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వివరించారు. సీఎం రాక ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం 12.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పట్టణంలో సభ ఉంటుందని తెలిపారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, పలు పనులు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఆధునికత వైపు వెళ్లాలి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్‌లో వస్తున్న ఆధునికత వైపు ముందుకు వెళ్లాలని చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 6 నెలల వరకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. మిగతా రోజుల్లో ప్రైవేట్ మార్కెట్‌లో ఉపాధి పొందేలా ఆలోచన చేయాలని కోరారు. త్వరలో హెూల్‌సేల్ వ్యాపారులతో మీటింగ్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. వారికి అవసరమైన క్లాత్ విషయమై చర్చిస్తామని ప్రకటించారు. యార్న్ బ్యాంక్ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వస్త్ర పరిశ్రమకు చెందిన రూ. 150 నుంచి 200 కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేశామని, యార్న్ సబ్సిడీ కూడా విడుదల చేస్తున్నామని వివరించారు. మిగితా అన్ని సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, టెస్కో జీఎం అశోక్ రావు, హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ సాగర్ పాల్గొన్నారు.

# రైతులకు సమాచారం ఇవ్వకుండా అధికారులు సర్వే ఎలా చేస్తారు

- శ్రీరాములు అందెల
-అధికారులు రైతుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోం - శ్రీరాములు అందెల
-రైతులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వం బాగుపడలేదు - శ్రీరాములు అందెల



**మహేశ్వరం 17, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లోని ఫ్యూచర్ సిటీ కొరకు వెయ్యబోతున్నటువంటి 300 ఫీట్ల రోడ్డు కోసం నిన్న బేగరికంచ, మీర్ ఖాన్ పెట గ్రామాల రెవెన్యూ పరిధిలో రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు రైతుల పొలాలలో నుంచి రోడ్డు సర్వే ఎలా చేస్తారంటూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ గారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యాలయంలో శ్రీరాములు గారు మాట్లాడుతూ అధికారులు రైతుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని అధికారులను మరియు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులు అడిగిన విధంగా న్యాయం జరిగేంతవరకు అధికారులు ముందడుగు వేయకూడదని, అదేవిధంగా అధికారులు రైతులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వానికి మరియు రైతుల మధ్య సమన్వయకర్తలుగా వ్యవహరించాలని కోరారు. రైతులు ఏవైతే న్యాయపరమైనటువంటి నష్టపరిహారం కోరుతున్నారో అట్టి విషయాలన్నీ ప్రభుత్వానికి తెలిసేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు తగిన న్యాయం చేయాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని తెలిపారు.

# ఎక్సెల్ ను ఢీ కొట్టిన బైక్

-వ్యక్తికి తీవ్ర గాయాలు

**కొల్చారం, (నీలగిరి ఎక్స్‌ప్రెస్):ే నవంబర్ 17:**
మండల కేంద్రమైన కొల్చారంలో టీవీఎస్ ఎక్సెల్ పై వెళ్తున్న వ్యక్తిని వెనుక నుండి వస్తున్న మరో బైక్ ఢీకొట్టడంతో ఎక్సెల్ నడుపుతున్న వ్యక్తి కాలు విరిగి, తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం దేవులపల్లి గ్రామానికి చెందిన యాద గౌడ్ కొల్చారం బాబా ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న బంధువుల వివాహానికి తన టీవీఎస్ ఎక్సెల్ పై వస్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డుపై నుండి ఫంక్షన్ హాల్లోకి మల్పే క్రమంలో హైదరాబాద్ నుండి మెదక్ వైపు వెళుతున్న మరో బైక్ బలంగా ఢీ కొట్టింది. దీంతో ఎక్సెల్ నడుపుతున్న యాదగౌడ్ కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న ఏఎస్ఐ తారా సింగ్ క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించారు. బాధితుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీలో ఆరు కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి ప్రతిపాదనలు



**విజయవాడ, నవంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆంధ్రప్రదేశ్‌లో మరో ఆరు చోట్ల ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు సర్కార్ ప్రతిపాదనలు ముందుకు తెచ్చింది. ఇందుకోసం ఫీజిబిలిటీ స్టడీ చేపట్టేందుకు రూ.1.92 కోట్ల నిధులను విడుదల చేసింది.
ప్రతిపాదిత ఎయిర్‌పోర్టులు:
కుప్పం: 1,501 ఎకరాలు నాగార్జున సాగర్: 1,670 ఎకరాలు
తాడేపల్లిగూడెం: 1,123 ఎకరాలు
శ్రీకాకుళం: 1,383 ఎకరాలు
తుని-అన్నవరం: 787 ఎకరాలు
ఒంగోలు: 657 ఎకరాలు
ఈ ఎయిర్‌పోర్టుల నిర్మాణం పూర్తయ్యాక, ఆంధ్రప్రదేశ్‌లో విమాన రవాణా సేవలు మరింత మెరుగుపడతాయి. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఈ ప్రతిపాదనలు చేసింది.


# కన్నా.. నేనున్నా భార్య గ్రూప్ 3 పరీక్ష రాస్తుండగా, 10 నెలల బిడ్డను నిద్రపుచ్చుతున్న భర్త



**కరీంనగర్, నవంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహిళల కెరీర్ ఎదుగుదలలో భర్త పాత్ర ఎంత ముఖ్యమైందో శంకర్ అనే యువకుడు తన చర్యలతో చూపించాడు. శంకర్, అక్వ్యింటెంట్‌గా ఉద్యోగం చేస్తూ, తన భార్య స్వప్న గ్రూప్ 3 పరీక్ష రాయడానికి కరీంనగర్‌లోని స్థానిక సిద్ధార్థ పాఠశాలలో సెంటర్ పడగా, దగ్గరలో ఉన్న ఒక షాపు వద్ద చిన్న గద్దెపై కూర్చొని, తమ పది నెలల బిడ్డను నిద్రపుచ్చాడు. నెటిజన్లు ఈ సంఘటనను అభినందిస్తూ, "మహిళల కెరీర్ ఎదుగుదలలో భర్త పాత్ర ఎంతో ముఖ్యమైందని" ప్రశంసించారు.

# కుల గణన ఒక చారిత్రాత్మక నిర్ణయం

– కేశంపేట్ మండల మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



**కేశంపేట 17, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులాల సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కేశంపేట మండల మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. అదివారం పాపిరెడ్డిగూడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో భాగంగా వారి గృహంలో కులగనన సర్వే జరిగింది. ఈ సందర్భంగా విశాల గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో తెలంగాణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలోనే కులగణనపై స్పష్టమైన ప్రకటన చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు..

# వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



**శేరిలింగంపల్లి నవంబర్ 17, (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వివేకానంద నగర్ డివిజన్లో వాకర్స్ అసోసియేషన్ విజయ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆర్ట్ అండ్ బార్ ఆధ్వర్యంలో పటేల్ కుంట పార్క్ లో వివేకానంద నగర్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ వారు కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమం, వనభోజనాల కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు.

## రక్తదానం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యువశక్తి ఫౌండేషన్



**వనపర్తి నవంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రం వివేకానంద చౌరస్థలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో పెద్దలు మాట్లాడుతూ మన 500 సంవత్సరాల కళ "అయోధ్య రామ మందిరం" మనమందరం కలిసి నెరవేర్చుకున్నాము.. మన రామ మందిరం కోసం గతంలో ఎంతో మంది స్వయం సేవకులు తమ ప్రాణాలను సైతం అర్పించారు. వారందరిని స్మరించుకుంటూ - వారికి నివాళులు అర్పిస్తూ "హుతాత్మతా దివాస్ - రక్తదానా శిభిరం" బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా వివేకానంద చౌరస్తాలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరం లో దాదాపుగా 60 మందికి పైగా రక్తదానం చేసి వారిలోని మానవత్వాన్ని, దేశభక్తిని చాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ కార్యకర్తలు, యువశక్తి ఫౌండేషన్ సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది , ఇంకా ముఖ్యమైన అతిథులుగా విచ్చేసిన హిందూ సంఘాల పెద్దలు పాల్గొనడం జరిగింది.

# లగచర్ల రైతులను రెచ్చగొట్టి అధికారులపై దాడి చేయించిన కేటీఆర్ ను వెంటనే అరెస్టు చేయాలి.

-గిరిజన నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి - భీఖ్యా నాయక్

-గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు - హన్మా నాయక్

**కడ్తాల్ నవంబర్ 17,(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కడ్తాల్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో గిరిజన నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి భీఖ్యా నాయక్, గిరిజన సేవా సంఘం అధ్యక్షులు హన్మా నాయక్, నాయకులు మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలోని ఫార్మా కంపెనీ కోసం భూసేకరణలో భాగంగా లగచర్ల గ్రామ ఘటనలో కేటీఆర్ భూసేకరణలో భూమిలేని బీఆర్ఎస్ పార్టీ వ్యక్తులు ప్రవేశించి గిరిజన రైతులను రెచ్చగొట్టి ఉసిగోల్పి కలెక్టర్, అధికారులపై దాడి చేయించడం కేసులో ఇరికించడం దారుణమని అన్నారు. కొడంగల్ ను 2018 లో కేటీఆర్ దత్తత తీసుకొని కృష్ణ జలాలతో కాళ్ళు కడుగుతా అని జనాన్ని నమ్మించి అధికారంలోకి వచ్చి కొడంగల్ నియోజకవర్గాన్ని పట్టించుకోని పాపాన పోలేదని అన్నారు. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి చేస్తుంటే ఓర్వలెక ఇలాంటి ఇలాంటి దాడి చర్యలకు పాల్పడుతున్నారని



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో భూసేకరణకు 100 శాతం రైతులు భూమి ఇవ్వడానికి ఒప్పుకున్నారని కానీ కొంత మంది రైతులకు కేటీఆర్ మరియు బీఆర్ఎస్ నాయకులు డబ్బు ఆశతో ఒత్తిడితో రెచ్చగొట్టి కావాలనే అధికారులపై హత్యాయత్నానికి ప్రయత్నం చేశారన్నారు. లగచర్ల గ్రామ గిరిజన రైతులందరూ అమాయకులని వాళ్లను కావాలనే డబ్బు ఆశతో రెచ్చగొట్టి అధికారులపై దాడులకు ఉసిగొల్పేలా చేసిన కేటీఆర్ ను మరియు బీఆర్ఎస్ నాయకులను వెంటనే శిక్షించాలని కోరారు. లగచర్ల గ్రామంలో రైతుల పేరుతో భూమి లేని బిఆర్ఎస్ నాయకులు పక్క ప్లాన్ ప్రకారంతో కలెక్టర్ గారిపై మరో ఇతర అధికారులపై దాడి చేయించారన్నారు. రాష్ట్రంలో అధికారం పోయిందని అక్కస్సుతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే పనిగా బీఆర్ఎస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ప్రజల తరపున పోరాడాల్సిన ప్రతిపక్షం అమాయక ప్రజల జీవితాలతో ఆడుకోవడం దురదృష్టకరమన్నారు. గత 10 సంవత్సరాలలో అధికారాన్ని అనుభవించి ధర్నాలకు నిరసనలకు అనుమతులు ఇవ్వనివారే ఈరోజు ధర్నాలు చేస్తుంటే హాస్యాస్పదమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కుట్రలు కుత్తాత్రాలతో ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి దాడి చర్యలను ఆపకపోతే భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, ఎస్సీ సెల్ బ్లాక్ అద్యక్షులు రామకృష్ణ, బిక్షపతి, లకృతి నాయక్, మల్లయ్య, నరేందర్, మోత్యా నాయక్, బలరాం నాయక్, రమేష్ నాయక్, నరేష్ నాయక్, దేవ్లా, సేవ్యా మరియు ఇతర గిరిజన, హరిజన నాయకులు ఉన్నారు.

# కొనసాగుతున్న మైసిగండి మైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు





**కడ్తాల్, నవంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** భక్తుల కొంగు బంగారంగా ప్రసిద్ధి గాంచిన మైసిగండి మైసమ్మ తల్లి బ్రహ్మోత్స వాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏటా కార్తీక మాసంలో 6 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా 3వ రోజు ఆదివారం అమ్మవారిని ఉదయం సుప్రభాత సేవలతో మేల్కొల్పి ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. రాత్రికి అమ్మవారికి పుష్పరథోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని కొబ్బరి, మామిడాకులు, వివిధ రకాల పూలు, విద్యుద్దీపాలతో శోభయమానంగా అమ్మవారిని



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

అలకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి చల్లంగా చూడు తల్లి అంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలి వంతునాయక్, ఈఓ స్నేహలత, ట్రస్ట్ సభ్యులు రామావత్ భాస్కర్, అరుణ్, ఆలయ ఉప అర్చకులు మాధారం యాదగిరి, ఆలయ సిబ్బంది చంద్రయ్య, రాములు, కృష్ణ, శ్రీనివాస్, సంతోష్ కుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మారనున్న వరంగల్ రూపురేఖలు



**వరంగల్ 17, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)** త్వరలోనే వరంగల్ రూపురేఖలు మారనున్నాయి. కొత్తగా రీజనల్ రింగు రోడ్డు, ఔటర్ రింగు రోడ్డు, ఇన్నర్ రింగు రోడ్డు ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 19న సీఎం రేవంత్‌రెడ్డి మాస్టర్ ప్లాన్‌పై అధికారిక ప్రకటన చేస్తారని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో వరంగల్ నగరం చుట్టూ ఉన్న మండలాలు, గ్రామాలకు మహర్దశ పట్టనుంది. వరంగల్ నగరంతో పాటుగా చుట్టూ ఉన్న 19 మండలాలు, 181 గ్రామాలకు మహర్దశ పట్టనుంది. గణనీయమైన అభివృద్ధి చోటు చేసుకుంటుంది. భూముల ధరలకు రెక్కలు రానున్నాయి.

## కిడ్నీ మార్పిడి కోసం ఆర్థిక ఆర్థిక సహాయం అందజేత



**వెల్దండ, నవంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన గోరేటి భరత్ (22) కొన్ని నెలలుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. రెండు కిడ్నీలు ఫెయిల్ కావడంతో, మెరుగైన చికిత్స అవసరం ఉంది. ఈరోజు, జియాగూడ మిత్రబృందం, గోరేటి భరత్‌కి సాయం చేయాలని నిర్ణయించుకుంది. జక్కుల చిన్న జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో, జియాగూడ మిత్రబృందం రూ. 51,000 చెక్కును గోరేటి భరత్‌కు అందించింది. కిడ్నీ మార్పిడి కోసం లక్షల రూపాయలు అవసరమవుతాయి కాబట్టి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గోరేటి భరత్‌కి సహాయం అందించాలని భరత్ కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## పట్టణ అభివృద్ధి ధ్యేయం: ఎమ్మెల్యే

**(నీలగిరి ఎక్స్ ప్రెస్) భువనగిరి** భువనగిరి పట్టణ అభివృద్ధే ధ్యేయంగా నిధులు మంజూరు చేయిస్తున్నామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి మున్సిపల్ పరిధిలో రూ.163 లక్షల నిధులతో చేపడుతున్న 16 అభివృద్ధి పనులకు ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. పట్టణంలో అన్ని వార్డుల్లో మౌలిక వసతులను అంచలవారిగా కల్పిస్తామని తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని చెప్పారు. నాణ్యత ప్రమాణాలతో ఈ నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. పుర అధ్యక్షుడు పోతం శెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల్ రెడ్డి, కౌన్సిలర్ గంగ భవాని, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తాడూరు నరసింహ, కే. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# హ్యూస్టన్‌లో తెలంగాణ అసోసియేషన్ 10వ వార్షికోత్సవ వేడుకలు విజయవంతం







-సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని ప్రతిష్టాత్మక టి.ఎ.జి.హెచ్ ఎక్సలెన్స్ అవార్డ్ తో సత్కరించిన కమిటీ

**హైదరాబాద్ 17, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** అమెరికాలోని హ్యూస్టన్ నగరంలో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ హ్యూస్టన్ (టి.ఎ.జి.హెచ్) నిర్వహించిన పదవ వార్షికోత్సవ వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా, టాస్క్ సీఓఓ మరియు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని ప్రతిష్ఠాత్మక టి.ఎ.జి.హెచ్ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించారు. కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన రాఘవేందర్ రెడ్డి తన పుట్టిన ప్రాంత అభివృద్ధి కోసం చేపట్టిన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు ఈ అవార్డుకు నాంది పలికాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టి.ఎ.జి.హెచ్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతున్నాయని అభినందించారు. "విదేశాల్లో ఉంటూ కూడా మన మూలాలను గౌరవించుకోవడం, మన సమాజానికి సేవలందించడంలో భాగస్వామ్యమవడం ఒక గొప్ప సామాజిక బాధ్యత. ఈ ప్రయత్నాలు కొత్త తరాలకు తెలంగాణ చరిత్రను, విలువలను అందించేందుకు నాంది అవుతాయి" అని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో హ్యూస్టన్ ప్రాంతానికి చెందిన అనేక తెలుగు ప్రవాసులు, సామాజిక కార్యకర్తలు, టి.ఎ.జి.హెచ్ అసోసియేషన్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సభలో టి.ఎ.జి.హెచ్ అధ్యక్షుడు మరియు కార్యవర్గ సభ్యులు తమ సంస్థ అభివృద్ధికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ హ్యూస్టన్ భాష, సంస్కృతి పరిరక్షణతో పాటు సామాజిక సేవలోనూ తనదైన గుర్తింపు సాధించిందని ఈ కార్యక్రమం ద్వారా పునరావృతమైంది.

# పెద్దకొత్తపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం, మహిళ మృతి



పెద్దకొత్తపల్లి, నవంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

పెద్దకొత్తపల్లి మండల పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నాగర్ కర్నూల్ నుండి కొల్లాపూర్ వెళ్తున్న కారు, కుడికిల్ల గ్రామానికి చెందిన మహిళ కల్వకోలు రహదారిపై వెళ్తుండగా వేగంగా దూసుకువచ్చి ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కారు డ్రైవర్ ప్రమాదం జరిగిన వెంటనే పరారయ్యాడు, అతడిని పట్టుకునేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చిమనగుంటపల్లి గ్రామంలో ఘనంగా మహా పడిపూజ

-పాల్గొన్న వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్



వనపర్తి నవంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):

వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామంలో ఆదివారం అయ్యప్ప పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన సత్యనారాయణ రావు కుమారుడు రాఘవేంద్రరావు గృహంలో ముత్తు కృష్ణ నరేందర్ గురు స్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో స్వామి వారి ఊరేగింపు అభిషేకం, అష్టోత్తరం, దివ్య పదునెత్తంబడి, బిక్ష కార్యక్రమాలు గణంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపి శర్మ, ఆదినారాయణ, నగేష్, వెంకన్న, కృష్ణ సాగర్, ఆనంద్, బుచ్చిరెడ్డి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-4 ఉద్యోగం సాధించిన పేదింటి కుర్రోడు



వనపర్తి సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):

శ్రీ రంగాపురం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సేనమోని సుధాకర్-కృష్ణవేణి దంపతుల కుమారుడు హరీష్ గురువారం విడుదలయిన గ్రూప్ -4 పలితాల్లో హైదారాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై సివరేజ్ బోర్డ్ జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించాడు. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు. ఈ సందర్భంగా పడిన కష్టానికి ఫలితం దక్కడం చాలా ఆనందంగా ఉందని హరీష్ అన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న సింగిరెడ్డి దంపతులు



వనపర్తి నవంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):

మర్రి జనార్ధన్ రెడ్డి కుమారుణ్ణి వివాహ వేడుకలలో పాల్గొన్న సింగిరెడ్డి.వాసంతి,నిరంజన్ రెడ్డిలు. నాగర్ కర్నూల్ మాజీ ఎం.ఎల్. ఎ మర్రి జమునా,జనార్ధన్ రెడ్డి కుమారుడు శశిధర్ రెడ్డి వివాహం అక్షితారెడ్డీతో హైదారాబాద్ హైటెక్స్ హాల్ నందు జరిగింది. ఇట్టి వివాహానికి మాజీమంత్రి నిరంజన్ రెడ్డి దంపతులు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యం దిశగా అడుగులు వేయాలి







-ప్రపంచంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మా రంగం

-జేఎన్టీయూ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. శోభరాణి

-మానవాళి మనుగడకు ఉపయోగపడే నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి

-ఎమ్ఆర్ఎం కళాశాల చైర్మన్ మహమ్మద్ హబీబుద్దీన్

-ఎమ్ఆర్ఎం కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ డే - 2024







ఇబ్రహీంపట్నం, నవంబర్ 17 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)

విద్యార్థులు ఉన్నత లక్ష్యం దిశగా అడుగులు వేయాలని జేఎన్టీయూ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. శోభరాణి అన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని చింతపల్లిగూడ ఎంఆర్ఎం కళాశాలలో మొదటి సంవత్సరం బీ. ఫార్మాసీ, ఎం.ఫార్మసీ, ఫామ్ -డీ విద్యార్థులకు ఓరియంటేషన్ డే - 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఓరియంటేషన్ డే ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.శోభరాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... విద్యార్థులకు చదువు నిజ జీవితంలో ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. నేర్చుకోవాలన్న తపన,ఆలోచనా విధానాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. వినగలిగే శక్తిని అలవర్చుకుంటే పుట్టుకొస్తాయని, తద్వారా సృష్టించవచ్చని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఫార్మారంగం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. హైదరాబాద్ చుట్టూ ప్రక్కల కూడా అనేక ఫార్మాసిస్టులో ఇండస్ట్రీలో ల్యాబులు, సెక్టర్లు, ఉండడం వల్ల ఫార్మాసీ చేసిన విద్యార్థులకు పెద్ద ఎత్తున ఉద్యోగ,అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ముచ్చర్ల ఫార్మసీటీ ఫార్మా రంగంలో ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధాగా చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోజులో ఉండే 24 గంటల సమయాన్ని 15 నిమిషాలుగా విభజించుకొని, అవసరాలకు అనుగుణంగా కలలను సాకారం చేసుకునే దిశగా కృషి చేయాలన్నారు. నేటి ఆధునికతకు అనుగుణంగా స్టార్టప్ మైండ్ సెట్ అలవర్చుకోవాలని, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం చేయాలన్నారు. అప్పుడే మానవాళికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయగలుగుతారని వివరించారు. జీవిత లక్ష్యం ఏర్పాటు చేసుకొని దాని సాధనకు నిరంతరం ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఫార్మసీ చేసిన వాళ్ళకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. అనంతరం ఎంఆర్ఎం కళాశాల చైర్మన్ మహమ్మద్ హబీబుద్దీన్ మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలను ఫార్మా రంగంలో చేర్పించాము పని అయిపోయింది అని కాకుండా నిత్యం పర్యవేక్షణ ఉండాలని కోరారు. విద్యార్థులకు ఎంఆర్ఎం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులకు అన్ని వసతులతో మెరుగైన విద్యను అందిస్తుందని చెప్పారు. ఫార్మా రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించి ఎంతోమంది తమ కళాశాల విద్యార్థులు వివిధ రంగాల్లో, కార్పొరేట్ దిగ్గజాలలో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. కళాశాలలో చేరిన విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు అన్ని విధాలుగా తమ కళాశాల యాజమాన్యం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఫార్మసీ విధ్యార్థులకు కావాల్సిన అన్ని వసతులను కల్పిస్తూన్నామన్నారు. ఫార్మా రంగంలో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది, ఉద్యోగ,అవకాశాలు కల్పించే విధంగా తమ కళాశాల కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ అసీప్దిద్దిన్ అన్సారీ, ప్రిన్సిపాల్ శ్యామ్, డాక్టర్ సునీత, వాహీద్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒక్క ఫోన్‌కాల్‌తో రూ.1.25 కోట్లు పోగొట్టుకున్న యువతి




విజయవాడ, నవంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

విజయవాడలో ఓ యువతి సైబర్ నేరానికి బలై, రూ.1.25 కోట్లు పోగొట్టుకుంది. గాయత్రినగర్‌కు చెందిన ఈ యువతి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తోంది. శుక్రవారం తల్లిదండ్రులను చూసేందుకు విజయవాడకు వచ్చిన ఆమెకు ఉదయం 10.30 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. ఆ వ్యక్తి ముంబై పోలీసులమని చెప్పి, "మీకు వచ్చిన కొరియర్‌లో మాదక ద్రవ్యాలున్నాయని మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాం" అని తెలిపారు. భయపడిన యువతి, అరెస్టు కాకుండా ఉండాలంటే డబ్బులు చెల్లించాలని చెప్పడం విన్నాక, ఆ మాటలను నిజమని నమ్మి, రూ.1.25 కోట్లు ఆ వ్యక్తి చెప్పిన బ్యాంక్ ఖాతాలకు పంపించారు. కొద్దిసేపటి తర్వాత మోసపోయినట్లు గ్రహించిన ఆమె, విజయవాడ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నగదు బదిలీ చేసిన బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించి, కేసు నమోదు చేశారు. పోలీసులు, "గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. డిజిటల్ అరెస్టు అంటూ వచ్చే ఫోన్లను నమ్మొద్దు. నకిలీ పోలీసుల మాటలకు భయపడి డబ్బులు చెల్లించొద్దు. అలాంటి ఫోన్‌కాల్స్ వస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలి" అని హెచ్చరిస్తున్నారు. కొద్దినెలలుగా విజయవాడలో సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు పేరుతో భయపెట్టి, రూ.లక్షల నుంచి కోట్లు గుంజేస్తున్నారని తెలిపారు. అంతే కాకుండా ప్రకాశం జిల్లాకు చెందిన పోకూరి శ్రీనివాసరావు, తన బ్యాంక్ ఖాతాలో రూ.2.40 లక్షలు తన ప్రమేయం లేకుండా విత్‌డ్రా చేయబడ్డాయని తెలుసుకొని నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాం

-జిల్లాలో 31 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-3 పరీక్ష

-పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు.

-సెక్షన్163 (బి యన్ యస్ యస్.) (144సెక్షన్)అమలు

-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ రావు



వనపర్తి నవంబర్ 17( నీలగిరి ఎక్స్ ప్రెస్):

ఆదివారం జరిగిన గ్రూప్ - 3 రాత పరీక్షలకు సంబంధించి వనపర్తి జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ పరిశీలించారు. పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పరిశీలించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల , పాఠశాల,రాజపేట్ గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల, కొత్తకోటలో నివేదిత జూనియర్ కళాశాల. బెస్ట్ గ్రామర్ హై స్కూల్, తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లా కేంద్రంలో మొత్తం 31 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఎస్పీ గారితో పాటు వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, కొత్తకోట సీఐ, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజల సహకరించాలి

**- దన్నోజు అరవింద్**



**నాగర్ కర్నూల్, నవంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలందరూ సహకరించాలని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దన్నోజు అరవింద్ చారి పిలుపునిచ్చారు. శనివారము జాతీయ బీసీ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ గృహంలో, సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యు లెటర్ స్వీకరించే వివరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దన్నోజు అరవింద్ మాట్లాడుతూ, "సర్వేకు ప్రజలందరూ సహకరించాలని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పొందాలంటే అధికారులకు సహాయ సహకారాలు అందించాలని" కోరారు.

# మూసి పరివాహ ప్రాంతంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి బస...పాదయాత్ర...





**హైదరాబాద్ 17, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మూసి పరివాహ ప్రాంతంలో రాత్రి బస తర్వాత గొల్నాక లోని తులసి రామ్ నగర్ లంక, కమలానగర్ బస్తీల్లో పర్యటిస్తు ప్రజలందరికీ అండగా ఉంటామని భరోసానిస్తు పాదయాత్ర నిర్వహించడం జరిగింది. వారితో పాటు కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి, హైదరాబాద్



సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు, సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ డివిజన్ బిజెపి మూల రవీందర్ గౌడ్, చుక్క జగన్, దాసోజు నాగభూషణం చారి, సీనియర్ నాయకులు ఆర్కే రామ్ చందర్, ఈశ్వర్, రాజేష్, దత్తు, రాజు, రాజు రెడ్డి, ఇంకా అనేకమంది నాయకులు బాధిత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం..

**నవంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్) నడికూడబీ**
హనుమకొండ జిల్లా నడికుడ మండల ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్త సమావేశం నడికుడ గ్రామ శాఖ అధ్యక్షుడు దుప్పటి శ్రీకాంత్ మాదిగ అధ్యక్షత వహించగా ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ముఖ్యఅతిథిగా విచ్చేసి మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నూతన మండల కమిటీల మరియు గ్రామ కమిటీల నిర్మాణంలో భాగంగా నడికుడ మండలంలోని ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్త సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలను నమ్మించి మోసం చేసిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై మాదిగలు తిరుగుబాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. డీఎస్సీలో మాదిగలకు అన్యాయం జరిగిందని గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ ఫోర్త్ నియామకాలు చేయకముందే వర్గీకరణకు ఆర్డినెన్స్ ద్వారా బిల్లు ప్రవేశపెట్టి తర్వాత నియామకాలు చేపట్టి మాదిగలకు నిండు అసెంబ్లీలో ఇచ్చిన మాట నిలుపుకోవాలని లేనిపక్షంలో మాదిగలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తారని తెలిపారు. నడికుడ మండల ఎమ్మార్పీఎస్ కమిటీని ఈనెల 20వ తేదీ 10 గంటలకు నడికుడ మండల కేంద్రంలో నిర్మాణం



చేయనున్నారు. కావున నడికుడ మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల మరియు మాదిగ రక్త బంధువులు పాల్గొని ఎమ్మార్పీఎస్ నడికుడ మండల కమిటీ నిర్మాణం కోసం సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల మండల గ్రామ కమిటీల నాయకులు దుప్పటి లడ్డు, రామంచ నరేష్, దండు సిద్దు, రాము, రాజేష్ దుప్పటి, దుప్పటి క్రిస్టఫర్, దుప్పటి రాజన్న, రాకేష్, రాజ్ కుమార్, మరియు వివిధ గ్రామాల మాదిగ కుల పెద్దలు పాల్గొన్నారు.

# డీఎస్సీ ఫలితాల్లో విజయం సాధించిన రాములు, జంగయ్యలకు సన్మానం



**కడ్తాల్, నవంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల పరిధిలోని అన్మాస్పల్లి గ్రామానికి చెందిన సిలువేరు రాములు, అలాగే కడ్తల్ మండలానికి చెందిన గోరేటి జంగయ్య, ఇటీవల జరిగిన డీఎస్సీ ఫలితాల్లో టీచర్ ఉద్యోగం సంపాదించారు. వీరిద్దరినీ జెర్పుల ట్రస్ట్ చైర్మన్ మరియు మాజీ కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పూలమాలతో సన్మానించారు. ప్రస్తుత రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం సులభం కాదు. కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని, తల్లిదండ్రులు మరియు గురువులు చెప్పిన మాట విని క్రమశిక్షణతో మెలిగినప్పుడు ఇలాంటి ఫలితాలు సాధించవచ్చని దశరథ్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు లక్ష్మణాచారి, వెంకటేష్, కరుణాకర్, రాజు, శ్రీనివాస్, అంజి, మోతిలాల్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# బర్దిపూర్ లోగల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మహా మృత్యుంజయ యజ్ఞం

**-యజ్ఞంలో పాల్గొన్న శివశక్తి జాతీయ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ కుమార్**
**-శివ శక్తి సమన్వయ కర్త సాయి కుమార్ గౌడ్**

**జహీరాబాద్ నవంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని బర్దిపూర్ లోగల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ఆదివారం జరిగినటువంటి మహా మృత్యుంజయ యజ్ఞానికి శివశక్తి జాతీయ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ కుమార్ చెట్లపల్లి మరియు వారితో పాటు శివ శక్తి సమన్వయ కర్త సాయి కుమార్ గౌడ్, వివిధ ప్రాంతాల నుండి శివ శక్తి నాయకులు రావడం జరిగింది. వారికి సిద్ధాంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వచనం ఇవ్వడం తర్వాత శివ శక్తి టీం శివ లింగాల పూజ చేయించడం జరిగింది. తదనంతరం మహా యజ్ఞంలో పాల్గొన్న తర్వాత ప్రముఖ వ్యాపారవేత్త అల్లాడి వీరేశం, కళ్యాణ్ కుమార్, సాయి కుమార్ గౌడ్ లు శ్యామ్ రావుని సన్మానించడం



జరిగింది . ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ కుమార్, శివ శక్తి సమన్వయ కర్త సాయి కుమార్ గౌడ్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి పండాల్, శివ శక్తి జిల్లా అధ్యక్షుడు శ్యామ్ రావు, శివ శక్తి రాష్ట్ర నాయకులు సతీష్ రచూరి, జహీరాబాద్ శివ శక్తి లీడర్ సంగమేశ్వర్, మహిళా కార్యకర్తలు అంజలి, మృదుల మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో కార్తీక కోటి దీపోత్సవం

**కార్తిక పౌర్ణమి దీపోత్సవం లో పాల్గొన్న డాక్టర్ చిక్కుడు అనురాధ**




**అచ్చంపేట, నవంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట పట్టణ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఘనంగా కార్తీక కోటి దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు మరియు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి, సీబీఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ పాటిశ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు ఈ దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో మహా సముద్రం చెరువులో పడి వ్యక్తి మృతి



**తలకొండపల్లి, నవంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల గ్రామంలో మహా సముద్రం చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తూ మునిగి చనిపోయాడు. స్థానికుల వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన ఈశ్వర్ (36), సాయంత్రం 5 గంటల ప్రాంతంలో మహా సముద్రం చెరువులో చేపల వేటకు వెళ్లాడు. అపశ్రుతి వల్ల ఈశ్వర్ నీటిలో మునిగి మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఇంకా వివరాలు పోలీసు విచారణలో వెల్లడికావాల్సి ఉంది.

# బ్రేన్ ఎంటర్ ప్రైజెస్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలి

**హైదరాబాద్, నవంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బ్రేన్ ఎంటర్‌ప్రైజెస్ జీతాలు చెల్లించకపోవడం మరియు లేఆఫ్‌ల కారణంగా నష్టపోయిన ఉద్యోగులు హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన పబ్లిక్ హియరింగ్‌లో పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఐటీ శాఖ



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని మంత్రి కోరారు . అలాగే ఉద్యోగులకు జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు,